# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట

శనివారం | 20 జులై, 2024 | పేజీలు : 06


## మొక్కలే జీవన ఆధారం



**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రపంచ మానవ మనగాడకు పచ్చటి చెట్లు ప్రగతికి మెట్లు మొక్కలే ఆధారమని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. శుక్రవారం చిట్యాల ప్రభుత్వ పాఠశాల ఆవరణములో స్థానిక పోలీస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావుపాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. డిఎస్పీ మాట్లాడుతూ గతంలో చెట్లు అడవులు ఎక్కువగా ఉండేవని, కలుషితం ఉండేది కాదని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేవారన్నారు. ఇప్పుడు చెట్లను, అడవులను నరకడం వలన స్వచ్ఛమైన గాలి లేక కలుషితమైన వాతావరణంతో ప్రజలు రోగాల బారిన పడు తున్నారని తెలిపారు. స్థానిక సీఐ దగ్గు మలేష్ యాదవ్, ఎంపీడీవో జయశ్రీ, తహసిల్దార్ ఖాజా మోహియోద్దీన్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్సై 2 ఎండి షా ఖాన్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కోసం పోరు

## కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు అరికడదాం : సిపిఐ



**ప్రజాపక్షం / వేలేరు :** గతఎన్నికల సమయంలో కేంద్రరాష్ట్రప్రభు త్వాలు నిరుపేదలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ అన్నారు శుక్రవారం సిపిఐ వేలేరు మండల కార్యదర్శి గడ్డమీది శంకరయ్య ఆద్వర్యంలో వేలేరు మండ లడిప్యూటి తహాశీల్దారు వేణుగోపాల్‌కు వినతి పత్రం సమర్పించారు ఈసంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు,బడుగు బలహీనవర్గాలకు నివసిం చేందుకు సొంత ఇంటి స్థలంలేక,పక్కాఇల్లు లేక దుర్భర జీవితం గడుతున్నారని అన్నారు అయినా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్తితి నెలకొందని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,డబుల్‌బెడ్ రూమ్‌లు నిర్మిస్తామని గొప్పలు చెప్పి పేదలను విస్మరించినందుకు అధికారం కోల్పోయిందని అన్నారు.ఇప్పుడున్న కాంగ్రేస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో బడుగు బలహీనవర్గాలకు సొంత ఇంటి కలను నెవేరుస్తినని హామీలు ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ లను అమలు చేసి ఆదుకోవాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ రంగసంస్థలను నిర్వీర్యంచేస్తూ కోట్లాది రూపాయలు కార్పోరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతూ రాయితీల పేరుమీద అప్పగించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాసంక్షేమాన్ని మరిచారని అన్నారు ఇటీవలే బొగ్గుగనులు వేలం వేసి బొగ్గుగను లను ప్రైవేట్ గుత్తాపెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అనడం సిగ్గుచేటని ఈప్రాంతంలో సింరేణి సంస్థ ద్వారా ఆధారపడి జీవిస్తున్న పేదప్రజలపై గుదిబండగా తయారైం దని అన్నారు కేంద్రప్రభుత్వం పక్కా ఇండ్లనిర్మాణంకు తమవం తుగా నిధులు కెటాయించి పేదప్రజల సొంత ఇంటికల నెరవేర్చా లని కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను అరికట్టాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఐ రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్,సిపిఐ వేలేరు మండలకార్యదర్శి గడ్డమీది శంక రయ్య,ఆదరి రమేశ్ తదితరలు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతోనే
# పసికందు మృతి



## కుటుంబ సభ్యుల ఆరోపణ

**ప్రజాపక్షం/బెజ్జంకి:** వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండల పరి ధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గుబిరె నరేష్‌వర్షిణి దంపతులకు మొదటి కాన్పు కావడంతో మొదటి నుండి స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు.నెలలు నిండినవర్షిణి డెలివరి కోసం అదే ఆసుపత్రిలో గురువారం ఆడ్మిట్ కాగా శుక్ర వారం ఉదయం సిజేరియన్ చేసి నవజాత ఆడ శిశువుకు పురుడు పోశారు.సిజేరియన్ సమయంలో ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అందుబాటులో పిల్లల వైధశ్యాధికారి లేకపోవడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా అప్పటికే మృతి చెంది నట్లు వైధ్యులు తెలుపడంతో కుటుంబ సభ్యులు ఒక్కసా రిగా ఖంగు తిన్నారు.ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం తోనే శిశువు మృతి చెందిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ భాధిత కుటుంబ సభ్యులు తమ బంధువులతో కలిసి ఆసు పత్రి ముందు బైటాయించి తమకు న్యాయం చేయాలని నిరసన చేపట్టారు.విషయం తెలుసుకునేన స్థానిక ఎస్ఐ కృష్ణారెడ్డి,సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను ఘటనా స్థలానికి చేరుకోని ఆసుపత్రి యాజమాన్యంలో మాట్లాడి తమకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు.

# 21న భూపాలపల్లిలో మంత్రుల పర్యటన



**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఈ నెల 21 న భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపి కడియం కావ్య రానున్నారని ఈ పర్యటనను విజయ వంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్ర వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాం గ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర మాటా డుతూ ఈ నెల 21న భూపాలపల్లి నియోజ కవర్గంలోని కొత్తపల్లి గోరి మండల కేం ద్రంలో నూతనంగా నిర్మించే ఎంపిడివో, ఎమ్మార్వో కార్యాలయల భవన నిర్మాణా లకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం గణపురం మండలంలోని గాం ధీనగర్, మైలారం గుట్టల్లో సుమారు 50 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రీయల్ పార్కు నిర్మాణ పనులకు శంకు స్థాపన చేయలనున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ఐడిఓసి సమావేశ మందిరం లో నిర్వహించే జిల్లా స్థాయి రివ్యూ మీ టింగ్‌లోమంత్రులు పాల్గొనన్నున్నారు.

# ఈ రోడ్డుపై నడిచేదెలా?

### అస్తవ్యస్తంగా రోడ్లు
### టెండర్లు పూర్తయినా ప్రారంభం కాని పనులు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** చినుకు పడితే చిత్తడే. ఎక్కడ చూసినా గతుకులు, గుంతల రోడ్లే. ఇంకొంచెం ఎక్కువ వర్షం కురిస్తే రోడ్లపైన వరద. కాలుపెట్ట సందులేకుండా బురద. వాహనాలకు వెళ్లడానికి

2

## సిసి కెమెరాలు అమర్చండి

**ప్రజాపక్షం/టేకుమట్ల** :టేకుమట్ల మండలంలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాను ఏర్పటు చేసేకోవాలని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు.మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో సిసి కెమెరాలపై అవగహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని గ్రామంలో ఎలాంటి దొంగతనాలు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఒక సీసీ కెమెరా ద్వారా గుర్తించచ్చు అని అన్నారు.మండలంలో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పటు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తులా రమేష్,కానిస్టేబుల్స్ మహేందర్,నాగరాజు,గ్రామస్తులు సాల్గోన్నారు.

## మూల నక్షత్ర పూజలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** మూల నక్షత్ర మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాదరి క్షేత్రంలో అమ్మవారు శాకాంబరి అవతారంలో భక్తులకు దివ్య దర్శనం కల్పించారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఏర్పాట్లు చేయగా, వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శుక్రవారం తెల్లవారుజామున మూల విశేష పూజలకు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ శ్రీకారం చుట్టారు. అనంతరం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, లక్ష ద్రాక్ష అర్చన, పుష్పార్చన, చండీ హోమం, ప్రత్యేక పూజలు తదితర వైభవంగా నిర్వహించారు. మూల మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు విశేష సంఖ్యలో తరలిరాగా, అమ్మవారి నామస్మరణతో ఆలయ సముదాయం మార్మోగింది. అలాగే ఆలయానికి అనుబంధంగా వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ శనైశ్చర, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య, శ్రీ చాముండేశ్వరి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కాగా క్షేత్రానికి తరలి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

## చిన్నారుల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/కొల్చారం:**అభ్యాసన ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను పెంపొందించేందుకు అంగన్వాడీలు కృషి చేయాలని సూపర్ వైజర్ లక్ష్మి నర్సమ్మ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం కొల్చారం అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, తలిదండ్రుల సమావేశం నిర్వహించి నట్టు సూపర్ వైజర్ లక్ష్మి నర్సమ్మ పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను, 03ఏళ్ల పిల్లలను పాఠశాలలో చేర్పించవద్దని మూడు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో పాటు విద్యా బోధనలను బోధిస్తున్నామని వారి శరీర దారుఢ్యానికి పౌష్టికాహార రూపంలో గుడ్డు, బాలామృతం పోషక విలువలు కలిగినటువంటి భోజనాన్ని అందజేస్తున్నామని అన్నారు. ప్రాథమిక అభ్యాసన ప్రాముఖ్యతను అంగన్వాడీ సర్వీసెస్ గురించి సూపర్ వైజర్ చర్చించారు. అంగన్వాడి టీచర్లు మంజుల, నీరజ, మేఘమాల, స్వరూప.ఆయాలు స్వప్న, ప్రేమిల పాల్గొన్నారు.

# ఈ రోడ్డుపై నడిచేదెలా?!

(1వపేజీతరువాయి)

ఇబ్బందులే కాదు కాలినగడకన వెళ్లాలంటే నరకమే. ఇది జనగామ పట్టణ రోడ్ల పరిస్థితి. జనం తమ ఇంటికి వెళ్లడానికి పడరాని పాట్లు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేరు. ఎంఎల్ఏ అసలే పట్టించుకోవడం లేదన్న విమర్శలువెల్లువెత్తుతుండగా నిధులు మంజూరై టెండర్లు పూర్తి అయినా అధికారులు పనులు ప్రారంభించకపోవడంమరో సమస్య. ఈ సమస్యకు చెక్కు పడుతుందా.. లేదా అంటు జనగాం జనం బెంబెలెత్తుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మొదటి మున్సిపాలిటి జనగామ.జిల్లాలుఏర్పడినతరువాత జిల్లా కేంద్రం. సుమారు లక్ష వరకు జనాభా ఉండగా 70 నుండు 80వేల వరు ఓటర్లు ఉన్నారు. జనగామ పట్టణం స్పీడ్‌గా అభివృద్ధి చెందుతుంది. గ్రామీణ ప్రాంత ప్రజలే కాకుండా ఇతర ఉద్యోగ రీత్యా ఇతర పట్టణాల నుండి వచ్చిన వారు సైతం సొంత ఇళ్లు నిర్మాణం చేసుకొని ఇక్కడే ఉంటున్నారు. ఇలాంటి పట్టణంలోనే సమస్యలు కోకొళ్లలు. ప్రధానంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. ఇంత పెద్ద పట్టణంలోఅండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేదు. కావల్సిన మేరకు మురుగు కాల్వలు సైతం లేదు. మూడు మార్గాలుగా నీరుకిందికి వెళ్తుంది. చిటకోడూరు రిజర్వాయర్ ప్రాంగ నుండి వర్షం నీరు వీవర్స్ కాలనీ, సంజయ్‌నగర్, ధర్మకంచె, అంబేద్కర్ నగర్ మీదుగా దేవి థీయేటర్ సమీపంలోని పెద్దమోరీ నుండి బతుకమ్మ కుంట పక్కగా నెల్లుట్ల చెరువుకు చేరుతుంది. అమ్మబావి మీదుగా రెడ్డి స్ట్రీట్, వాసవి కాలనీ, వైష్ణవి స్కూల్ మీదుగా నెల్లుట్ల చెరువుకు చేరుతున్నాయి. ఇక రంగప్ప చెరువు నుండి కుర్మవాడ, భవానినగర్, సెయింట్ మేరీస్ స్కూల్ మీదుగా కలెక్టరేట్ వెనకాల గల చెరువులు చేరుతున్నాయి. పైన తెలిపిన విధంగా వచ్చే నీరు అంతా చిన్న కాల్వలు, రోడ్లపై నుండి పొర్లుకుంటు వచ్చే నీరే. దీనితో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రంగప్పచెరువు క్రిందిబాగం నుండి వచ్చే నీరుతో హైదరాబాద్ రోడ్డు పూర్తిగా జలమయం అవుతుంది. వర్షం కురిసిన రెండు రోజుల వరకు వాహనాలకు, నడుచుకుంటు వెళ్లడానికి ఇబ్బందే.

### 2వ వార్డు పరిస్థితి దారుణం

ఇక జనగామలోనే రెండవ వార్డు అతి వేగంగా అభివృద్ధి



చెందింది. జిల్లా కలెక్టరేట్‌తో పాటు దుర్గమ్మగుడి ప్రాంతం, ప్రిస్టన్ కాలనీ, టీచర్స్ కాలనీ, ప్రిస్టన్ గ్రౌండ్ ఏరియాలో విలువైన భవనాల నిర్మాణం జరిగింది. వార్డు విశాలమైంది. ఇక్కడ సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వల సమస్య తీవ్రంగా ఉంది. బస్టాండ్ నుండే కాకుండా వీవర్స్‌కాలనీ, సంజయ్‌నగర్ నుండి వచ్చే నీరు కూడా రెండో వార్డు నుండే పారుతుంది. ఇక్కడ మురుగు కాల్వలు లేవు. ప్రిస్టన్ ఏరియాతో పాటు టీచర్స్ కాలనీలో మురుగు కాల్వలతో పాటు సిసి రోడ్లు లేవు. దీనితో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డు కౌన్సిలర్ ఎన్నిసార్లు మున్సిపాల్టీలో చర్చించినా, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు.

### 13.5 కోట్ల పనులకు టెండర్లు పూర్తైనా ప్రారంభం కాలేదు

జనగామ పట్టణానికి ఇటీవల 25 కోట్లు మంజూరయ్యాయి. వాటితో అత్యధికంగా 13.5 కోట్లు సిసి రోడ్లకు కేటాయించారు. గ్రామాల్లో పనులు ప్రారంభించారు తప్ప పట్టణంలో మాత్రం ప్రారంభించడం లేదు. రెండో వార్డులో ప్రిస్టన్ కాలనీ, కళ్యాణం చంద్రమౌళి ఇంటి రోడ్డుతో పాటు మాజీ కౌన్సిలర్ దస్తగిరి ఇంటి ముందు విద్యుత్ శాఖలో పనిచేసే సంకె రవీందర్ ఇంటి ముందు రోడ్డుకు టెండర్లు పిలిచారు. అయినా పనులు ప్రారంభం కాలేదు. దీనితో రెండో రోజులుగా కురుస్తున్న వర్షంతో ఆ ప్రాంతం పూర్తిగా బురదమయం కావడమే కాకుండా నడవడానికి వీలులేకుండా ఉంది. గతుకులు, గుంతల్లో నీరు చేరడంతో నివాస గృహాల్లోకి వెళ్లె వారు వ్యయ ప్రయాసాలు పడుతున్నారు.

## కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిజెపి అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ రమ పిలుపునిచ్చారు. శుక్రవారం జనగామలోని సిఐటియు కార్యాలయంలో యూనియన్ విస్తృత స్థాయి సమావేశం బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్ రమ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి వేతంగా తన సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ చట్టాలను 4 కోడ్‌లుగా అమలు చేస్తుందన్నారు. సింగరేణి, బొగ్గు బ్లాక్ ప్రైయివేట్‌కరణ, వేలాని పూనుకుందన్నారు. గతంలో పార్లమెంట్ ఆమోదించిన 4 కోడ్‌లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్‌ల వేలం రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం 26వేలు నిర్ణయించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా బిజెపి బాటలోనే నడుస్తుందన్నారు. ఇటీవల కాంగ్రెస్ పరిశ్రమాధిపడుతకు తలొగ్గి 73 షెడ్యూల్స్‌ను ఎంప్లాయిమెంట్స్‌లలో పనిచేస్తున్న కార్మికులకు కొత్త జీఓలను విడుదల చేసిందన్నారు. ఈ నెల 24 నుండి జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కార్మికులకు పెద్దపీట వేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా కోశాధికారి సుంచు విజేందర్,జిల్లా ఉపాధ్యక్షులు అన్యబోయిన రాజు, సహాయకార్యదర్శి కొడెపాక యాకయ్య, బూడిద ప్రశాంత్, గాడి సుభాషిణి, మల్లేష్, రాజ్ నాగరాజు, రాంచంద్రం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**ప్రజాపక్షం/తొర్రూరు** : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని లయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం లయన్ లక్ష్మి నర్సింహారావు జన్మదినం పురస్కరించుకొని మండలంలోని అమ్మాపురం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులకు రూ. 13 వేల విలువ



చేసే నోటు పుస్తకాలు, జామెట్రిక్ బాక్సులు, మిఠాయిలు అందించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదవిద్యార్థులు ఉండే ప్రభుత్వ పాఠశాలల్లోనే లయన్స్ క్లబ్ సభ్యులు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. అందుకు తగ్గట్లుగా మండలంలోని వివిద ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం అనేక రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతిభ గల వారు ఉంటారని, కాకపోతే సరైన సమయంలో ఉపాధ్యాయులు వారిని గుర్తించి సానబెట్టాలన్నారు.లయన్ నవీన్‌కుమార్, లయన్ లక్ష్మి నర్సింహారావు, వెంకటరెడ్డి, రేగూరి వెంకన్న, దామెర సరేష్, వేలూరి శారద, శ్రీదేవి, తమ్మెర విశ్వేశ్వరరావు, వీరబద్రారావు, కుమార స్వామి, హెచ్ఎం తుమ్మ వెంకటేశ్వర్ల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండిక్యాప్డ్ సర్టిఫికెట్‌పై ప్రస్తావన



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** అవయవ దాతలు,గ్రహీతలకు ఫిజికల్ హ్యాండిక్యాప్డ్ సర్టిఫికెట్ అందించాలని ఆ విషయంపై శాసనసభలో ప్రస్తావించాలని కొత్తగూడెం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ను సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులో మడిశెట్టి సూర్యప్రకాష్ మహేశ్వరి ఇద్దరూ ఉపాధ్యాయులు వారి కూతురు కృష్ణజ కిడ్నీ సమస్యతో భాధపడుతుండగా తన తల్లి అయినటువంటి ఉపాధ్యాయురాలు మహేశ్వరి తన కూతురు ఆరోగ్యాన్ని రక్షించుకోవడం జరిగింది. సమస్యను సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధిరెడ్డి కూనంనేని సాంబశివరావుకు వివరించారు. ఇలాంటి సమస్యతో రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించి వీరికి ఫిజికల్ హ్యాండిక్యాప్డ్ సర్టిఫికెట్లు అందించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా వీరికి జీవితకాలం ప్రభుత్వం మందులు ఉచితంగా అందించాలని కోరారు. ఇలాంటి వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని కోరారు. ఈ సమస్యను అసెంబ్లీలో స్పందించాలని కూనంనేని సాంబశివరావుని కోరారు. వీరికి భవిష్యత్తులో ఉన్నత విద్య అవకాశాలకు సదరన్ క్యాంపు ల ద్వారా ఫిజికల్ హ్యాండిక్యాప్డ్ సర్టిఫికెట్లు అందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదుకునేలా అసెంబ్లీలో ప్రస్తావించాలని సాంబశివరావుకు సమస్యను వివరించి వినతి పత్రం అందజేశారు. పెరుగుకుమార్, తండ సందీప్, వీరవెల్లి రవి, మేక వీరన్న, బానోత్ లింగ్య నాయక్, మాఘం లోకేష్, మేక వెంకటేష్, నిదిగొండ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/కొడకండ్ల:** నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. శుక్రవారం మన ఊరు మన ఎమ్మెల్యే పల్లె బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని రేగుల గ్రామంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అధికారులతో పర్యటించి ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామంలో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లను, రోడ్లను, సైడ్ కాలువలను పరిశీలించి గ్రామంలో ఉన్న సమస్యలపై ఆరా తీయడం జరిగింది. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే స్థానిక అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత శాఖల అధికారులు, స్థానికులతో మాట్లాడి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటిన ఎమ్మెల్యే...

మండలంలోని రేగుల తండా గ్రామ పంచాయితి ఆవరణలో వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మొక్కలను నాటడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణకోటికి చెట్లే జీవనాధారమని కావున ప్రతి ఒక్కరు కొన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీవో శేషాద్రి సూరి, ఏపీవో నరిగె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య, పంచాయితి కార్యదర్శి రేణుక, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## సమాచార చట్టం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా రామచందర్

**ప్రజాపక్షం/తొర్రూరు** : సమాచార చట్టం పరిరక్షణ కమిటి మహబాదు జిల్లా అధ్యక్షులుగా మహంకాళి రామచందర్‌ను నియమించినట్లు పరిరక్షణ కమిటి రాష్ట్ర అధ్యక్షులు ఎడగండ్ల వెంకటేష్ తెలిపారు. నియామకపు పత్రాన్ని రామచందర్‌కు అందించారు. రామచందర్ మాట్లడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు అయ్యేలా నా శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. నా నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా పరిరక్షణ కమిటి బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు రాజ్య స్థాపన కాంగ్రెస్‌తోనే సాధ్యం







**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** దేశం, రాష్ట్రంలో రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ నిధుల విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ ఏరియా ఆసుపత్రి



నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో పెద్ద సంఖ్యలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎడ్ల బండి, ట్రాక్టర్ ను స్వయంగా నడిపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణ మాఫీ చేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ దని అన్నారు. రుణమాఫీ అనేది దేశ చరిత్రలోనే ఒక మరపురాని ఘట్టంగా అభివర్ణించారు. ఈ దేశంలో రైతులను మోసం చేసిన ఎన్నో ప్రభుత్వాలు చూసామని, ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అవంతరాలు ఉన్న రుణ మాఫీ చేసి రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. రైతుల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ సోనియా గాంధీ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, పిప్పాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, అప్పం కిషన్, సాంబమూర్తి, స్థానిక కౌన్సిలర్లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంగెం:** పంట రుణమాఫీపై ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో బైక్ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం సంగెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ.. 2022 మే 6న వరంగల్‌లో కాంగ్రెస్ ఆద్వర్యంలో నిర్వహించిన సభలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన ఆయన ప్రభుత్వం ఇచ్చిన మాట



ప్రకారం.. నిలబెట్టుకొని రైతు ప్రభుత్వంగా నిరూపించుకున్నామన్నారు. ఏడు నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమానికి రూ. 30 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రుణమాఫీతో మరో రూ. 31 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. రైతు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు సవాల్ విసిరారని దమ్ముంటే సవాల్‌ను స్వీకరించి రాజీనామా చేయాలని, లేకుంటే అసెంబ్లీ ముందు గాంధీ విగ్రహం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పరకాల కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేశ్, మండలాధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేశ్, యూత్ మండలాధ్యక్షుడు ఏపీఆర్, నాయకులు నరహరి, రవికుమార్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల లోపు రుణమాఫీ పథకాన్ని అమలు చేయడంతో కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం మొదటి విడతగా లక్ష రూపాయల మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ పాషా, పార్టీ ఉపాధ్యక్షులు రఘు, కార్యదర్శి చర్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు కె.లక్ష్మణ్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు తిమ్మాపూర్ పోచయ్య, తల్ల శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ చారి, కొట్టాల మాజీ సర్పంచ్ నరహరి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, నాయకులు పర్వతాలు ఎగబాల్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** రైతులకు ఋుణమాఫీ చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. జహిరాబాద్ మండల అల్గోల్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నేత మాల్‌రెడ్డి ఆద్వర్యలో సంబరాలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని మల్లారెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి రైతు బిడ్డ ని రైతన్నల అభ్యునతికి కృషి చేస్తున్నారన్నారు. రైతు ప్రభుత్వం కాంగ్రెస్ అని రైతు పక్షపాతి ముఖ్యమంత్రి అన్నారు. ఋుణమాఫీ చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ శ్రేణులు రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యంచేస్తున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్‌డిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఏఐఎఫ్‌డిఎస్ జాతీయ జనరల్ బాడి సమావేశాలు ఆగస్టు 1,2 తేదిలలో హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ జాతీయ జనరల్ బాడీ సమావేశాలను విజయవంతం చేయాలని కోరుతూ నర్సంపేట పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలో



అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగా ఉందన్నారు. కార్పోరేట్ విద్య వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట మార్చడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్‌బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. గురుకులాలకు సొంత భవనాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు కేటాయించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మించాలని కోరుతూ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షుడు గూడ సాయిరాం, డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజు, రాకేష్, వంశీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో జోరుగా సన్న వరి సాగు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వానాకాలం సాగులో రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. బోర్ల వద్ద రైతులు పరిసాగు కోసం సన్నరకం పంటపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.వివిధగ్రామాలుఅచ్చంపేట లింగాపూర్‌గొల్లపల్లిబ్రాహ్మణపల్లినారాయణపూర్, ఆవంచ రుస్తుంపేట రామచంద్రాపూర్ తదితర గ్రామాలలో జోరుగా నాట్ల సాగు కొనసాగుతుంది.

## ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింప చేయాలి

**ప్రజాపక్షం/గజ్వేల్:** బ్యాంకు రుణాలు పొందిన రైతులందరికీ రూ 2 లక్షల ఋుణ మాఫీ పార్థింపజేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో మీడియాతో మాట్లాడుతూ కొంతమంది రైతుల పేర్లు జాబితాల్లో లేవని దానిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు చొరవ చూపాలని కోరారు. అర్హులైన ప్రతీ రైతుకు మాఫీ వర్తింప చేసే విధంగా రైతుల పక్షాన పోరాడుతామని అన్నారు. ఇంకా ఇవ్వని రైతు భరోసాను అందించాలని, వచ్చే నెలలో ముగుస్తున్న రైతు భీమా పథకం రెన్యూవల్ పై నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అనుగుణంగా అవసరమైన నిధులను కేటాయించాలని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు విసిరిన ఛాలెంజ్ ను పూర్తిగా వినకుండానే కాంగ్రెస్ నేతలు తమకు తోచిన విధంగా మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలలోని 13 అంశాలను, రైతు రుణమాఫీని ఆగస్టు 15లోపు ఆమలు చేస్తే రాజీనామా చేసి మళ్ళీ ఉపఎన్నికల్లో కూడా పోటీ చేయనని, లేని పక్షంలో ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా? అని సవాల్ విసిరినట్లు గుర్తు చేశారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నిరుపేద విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవడానికే ఈ సంఘమిత్ర ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ ట్రస్ట్ నిర్వాహకుడు గుర్రపు రవీందర్ తెలిపారు. భూపాలపల్లి మండలం లోని కమలాపురం గ్రామానికి చెందిన రేగళ్ల ప్రమోద్ సంఘమిత్ర డిగ్రీ,పీజి కళాశాలలో బీకాం సీఏ ఫైనల్ ఇయర్ చదువుచు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. భూపాలపల్లి సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రేగళ్ల ప్రమోద్ తల్లిదండ్రు లైన రవి లత లను, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ నిర్వాహకులు గుర్రపు రవీందర్ మాట్లాడుతూ.. నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, రేగళ్ల ప్రమోద్ కుటుంబానికి ఎల్ల వేళలా అండగా ఉంటూ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఎలూగూరి హరికృష్ణ, లెక్చరర్స్ మొగిలి, రాజేష్ కుమార్, రాజు, నరేందర్, సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కుందారం క్రాస్ రోడ్డు వద్ద గల మహేష్ టీ స్టాల్ నందు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు షాపులో పరిశీలించగా ప్రభుత్వ నిషేదిత మీరాజ్, సాగర్, గుట్కా ప్యాకెట్లు దొరికాయని రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత మీరాజ్, సాగర్, గుట్కా ప్యాకెట్స్ ఎక్కడినుండి లభించాయని నిందితుడు మహేష్‌ను విచారించగా జనగామలో గల మహ్మద్ యాకూబ్ పాషా అనే వ్యక్తి తనకు అమ్ముతాడని తెలిపాడన్నారు. వెంటనే మహేష్‌ను తీసుకెళ్లి జనగామలోని అంబేద్కర్ నగర్‌లో గల ఎండీ యాకూబ్ పాషాను విచారించి అతని వద్ద గల రూ.84,560 విలువగల పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకోవడం జరుగిందన్నారు. ఇద్దరు నిందితులపై ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్నందుకు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సీహెచ్ రాజు, కానిస్టేబుల్స్ రాజేష్, దేవ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా విద్యార్థి నాయకుల అరెస్ట్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** నిరుద్యోగులకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీ, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని ప్రశ్నిస్తూ నిరుద్యోగులందరు టీఎస్పీఎస్సీని ముట్టడి, మహాధర్నా నిర్వహించినందుకు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ మండపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. గ్రూప్2, 3 వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అరెస్ట్‌లకు భయపడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాలఘణపురం గ్రామశాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, కెల్లపు లక్ష్మి నారాయణ, గట్టగల్ల శ్రీహరి, లింగాల వెంకటేష్, దండిగ మహేష్, బెజ్జం చంద్రయ్య, చల్ల వెంకటరెడ్డి, లక్ష్మి నారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య, టీఎస్‌కే తండ మాజీ సర్పంచ్ బాలు నాయక్ తల్లి మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, రంగినేని సత్యనారాయణ, యాకయ్య, దివ్యాంగుల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, దిండిగాల వెంకన్న, మద్దికుంట్ల స్వామి, గుమ్మడి రాజుల మధు, నర్సయ్య, బొంకూరి ఉప్పలయ్య, శివరాత్రి వెంకటేష్, వాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా గోరింట

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ఆషాడ మాసం వచ్చిందంటే ఇంటింటా గోరింటాకు సందడి కనిపిస్తుంది. మహిళలు సామూహికంగా గోరింటాకు చేసుకోవడం కనిపిస్తుంది డిజైన్లు చేతులపై అలంకరించుకుంటున్నారు. గోరింటాకు చెట్టు ఎక్కడ ఉన్న వెతికి ఆకు దూసుకొచ్చి మిక్సీలో రుబ్బుకొని పెట్టుకుంటారు. ఓవైపు సాంప్రదాయం కాగా అందులో ఔషధ గుణాలు, ఎన్నో, ప్రయోజనలను చేకూరుస్తాయని నిపుణులు చెప్తున్నారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసం వాన కాలంలో వస్తుంది వాతావరణం చల్లగా ఉంది. ఈ కాలంలో శరీరంలో ఉండే వేడిని తగ్గించే గుణం గోరింటాకు ఉంది. రోగని నిరోధక శక్తిని పెంచి రక్త ప్రసరణ జరిగేలా చేస్తుంది అందుకే ఈ మాసంలో మహిళలు యువకులు సామూహికంగ ఆలయాలలో ఇండ్లలో గోరింట వేడుకలు నిర్వహిస్తాటారు. నిత్య ఆరోగ్యదాయకమని సూచించారు.

### ప్రకృతి సిద్ధంగా

### ఉపాధ్యాయురాలు స్వప్న, కేజీవీపి

ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంప్రదాయం గతంలో రోట్లొరుబ్బి పెట్టుకునే వారు. ఇప్పుడు సులభ పద్ధతులు ఎన్నో వచ్చాయి

## 8వ రోజుకు చేరిన రైతుల దీక్ష

**ప్రజాపక్షం/నర్సాపూర్:** కొండ పోచమ్మ కాలువ నిర్మాణం చేపట్టొద్దని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొండపోచమ్మ భూ నిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా శుక్రవారం శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన రైతులు, నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట, లింగాపూర్, బ్రాహ్మణపల్లి, చిన్నచింతకుంట గ్రామాలకు చెందిన రైతులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా కొండపోచమ్మ కాలువ వద్దు సెమీ అర్బన్ ముద్దు అని నినాదాలు చేస్తూ దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామాల రైతులు నరసింహారెడ్డి, మహేష్ గౌడ్, అంజా గౌడ్, కృష్ణ గౌడ్, పోచయ్య, అంజయ్య, రాజమౌళి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి వినతి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ, జనరల్ సెక్రటరీ ఆనంద్ శర్మలు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం స్పందించి అర్చకుల బదిలీలు చేపట్టవద్దని ఐఏఎస్ శేషాద్రికి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం తెలిపారన్నారు.

# జిఓ 10ని రద్దు చేయాల్సిందే

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం ఛలో హైదరాబాద్ బయలుదేరారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కడారి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తమ సమస్యల పరిష్కారం కోసం 253 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిలవధిగా సమ్మె చేశారని గుర్తు చేశారు. జేఏసీ రాష్ట్ర నాయకత్వంతో ఆర్థికమంత్రి హరీష్ రావు, ఐసిడిఎస్ మంత్రి సత్యవతి చర్చలు జరిగాయన్నారు. ఆసరా పెన్షన్ చెల్లిస్తామని, 65 సంవత్సరాల లోపు ఎవరైనా అంగన్వాడీ టీచర్స్ వర్తింపచేస్తామని, రెండవ పిఆర్సిలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన ఐదు శాత ం ఐ ఆర్ అంగన్వాడి టీచర్ సిలబస్ కు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లోను మెయిన్ సెంటర్ లుగా చేస్తూ జీవో ఇస్తామని, సమ్మె కాలపు వేతనాలు చెల్లిస్తామని ప్రమాద బీమా రెండు లక్షలు ఇస్తామని, స్పష్టమైన హామీని ఇచ్చారన్నారు.

# ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేశారు..

**ప్రజాపక్షం/నర్సాపూర్:** రాష్ట్రంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ అన్నారు శుక్రవారం నర్సాపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో ఆసుపత్రులకు వైద్యం కోసం వచ్చే రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు గ్రామ పంచాయతీలలో నిధులు లేక చెత్తాచెదారం తొలగించే ట్రాక్టర్ల లో డీజిల్ పోయే లేక నిలిపి వేస్తున్నారని అన్నారు. అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందుతుంది అన్నారు. సంబరాలు చేసుకునే కొత్త రేషన్ కార్డుల మాటి లేదని విమర్శించారు. అనేక సమస్యలతో ప్రజలు సతమతపడుతుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం రుణ మాఫీ పేరట సంబరాలు చేసుకోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు కౌన్సిలర్లు సంఘసాని సురేష్, యాదగిరి, రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బిజెపి నాయకులు పాప గారి రమేష్ గౌడ్, ఎద్దు రమేష్ యాదవ్, ఆంజనేయులు, బాల్రాజ్, రామ్ రెడ్డి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎలు వెంటనే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన 4 పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని టిఆర్‌టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని యూపిఎస్, దామరచెరువు పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. 40శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలన్నారు. లెఫ్ట్ ఒవర్ వేకెన్సీలను వెంటనే బర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్య కార్మికులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నూతనంగా ఎస్‌జిటి నుండి ఎస్ఏలుగా, పిఎస్ హెచ్ఎంగా పదోన్నతి పొందిన టిఆర్‌టిఎఫ్ సంఘ బాద్యులనురామాయంపేట, నిజాంపేట మండలాల శాఖల అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐరేని రవీందర్‌గౌడ్, జిల్లా అసోసియెట్ అద్యక్షులు ప్రభాకర్, జిల్లా అదనపు ప్రదాన కార్యదర్శి మోహనశర్మ, రామాయంపేట మండల మాజీ అద్యక్షులు సరాఫ్ ఇంద్రసేనాచారి, మాజీ ప్రదాన కార్యదర్శి శేఖర్, నిజాంపేట మండల అద్యక్షులు నవీన్ రత్నాకర్, జిల్లా నాయకులు నాగేందర్, రమేష్, వెంకట్‌రెడ్డి, కిషన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ళు... సరికొత్త మోసాలు జాగ్రత్త



**ప్రజాపక్షం/కమలాపూర్:** సైబర్ నేరగాళ్ళు కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారని, మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. మీ అబ్బాయి లేదా అమ్మాయి గంజాయి కేసులో పట్టిబడినాడు లేదా ఇంకా ఏదైనా కేసులో పట్టుబడినాడు అని నేను పోలీస్ ఆఫీసర్ ను మాట్లాడుతున్నాను, మీరు వెంటనే మేము చెప్పిన నంబర్ కు డబ్బులు పంపించండి లేకుంటే మీ అబ్బాయిని, అమ్మాయిని జైలుకు పంపిస్తామని బెదిరింపుకాల్స్ చేస్తున్నారు. +9234848 18 370, +97118001088, 07316856787 అను నంబర్‌ల నుండి వాట్సప్ కాల్స్ వస్తున్నాయి. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇటువంటి కాల్స్‌కు స్పందించకండి,లింకులు కూడా ఓపెన్ చేయకండి, అనుమానం వస్తే తక్షణమే 1930 కు కాల్ చేయగలరని కోరారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక లాభాలు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలో గూడురు గ్రామంలోని రైతు వేదిక యందు రైతులకు వేప ఆకులను ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన చీడపీడల నివారణ పద్ధతులపై ఎస్సార్ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల విద్యార్థులచే, డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి. భూపాల్ రాజ్, కో ఆర్డినేటర్ డాక్టర్ రాథోడ్ లాల్ సింగ్ మార్గదర్శకత్వంలో అవగాహన కల్పించారు. వేప ఆకులతో సహజ తెగులు నివారణ ద్రావణాన్ని ఎలా తయారు చేయాలో రైతులకు చూపించారు. ఇది పర్యావరణ అనుకూలమైన విధానం అని, ఇది స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని, రసాయనిక పురుగుమందుల అవసరాన్ని తగ్గిస్తుంది. రైతులు నేరుగా సూర్యరశ్మి కి గురి కాకుండా ఉండటానికి, వర్షపు రోజులలో దీనిని ఉపయోగించకుండా ఉండటానికి ఉదయం లేదా సాయంత్రం ఈ ద్రావణాన్ని ఉపయోగించాలని సూచించారు. వేప ఆకులను సహజ తెగులు నియంత్రణ పద్ధతిగా ఉపయోగించడం ద్వారా రైతులు తమ ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవచ్చునని, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కావ్య శ్రీ, ఐశ్వర్య, సాత్విక, పూజా, చందన, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, రైతులు ఆలప్ప, మల్లారెడ్డి, కోటేశ్వర్, నాగయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగూర్ నీటిని వదలండి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** సాగునీరు కోసం సింగూ ర్ డ్యాం నుండి రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి శుక్ర వారం బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురువకపోవడంతో రైతులు వరి నాట్ల కోసం నాన ఇబ్బందులు పడుతున్నారని, సాగునీరుకై సింగూర్ డ్యాం నుండి రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని అలాగే కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నుండి నిజం సాగర్ ప్రాజెక్టు కు పసుపులేరు ద్వారా రెండు టీఎంసీల నీటిని విడుదల చేయాలని వారు కోరారు. సకాలంలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరళాదేవి మృతి

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సరళాదేవి (55) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్న ప్రిన్సిపల్ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. సరళాదేవి గత 5 సంవత్సరాలుగా రామాయంపేట గురుకుల పాఠశాలలో విదులు నిర్వహిస్తున్నారు. విద్యార్థినిలు, సిబ్బందితో కలుపుగోలుగా ఉండే ప్రిన్సిపల్ మృతిచెందినట్లు తెలియడంతో పాఠశాలలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆమెతో విదులు నిర్వహించిన తోటి సిబ్బంది, విద్యార్థినిలు కన్నీటి పర్వంతమయ్యారు. మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి తరలించినట్లు తెలిసింది.

## అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన




**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కృషి విజ్ఞాన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విధ్యార్థులకు అంతరిక్షంలో ప్రయోగించే రాకెట్లపై ఇస్రో శాస్త్రవెత్త గణేషన్ అవగాహన కల్పించారు. డీఈఓ రాధాకిషన్ మాట్లాడుతూ విధ్యార్థులు ప్రతీ ఒక్కరు అంతరిక్షంలో జరిగే రాకెట్ల వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్తా, లక్ష్మి కాంతరావు, హెచ్ఎం బాలచందర్, కేజీబీవీ ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండల ఎంఇఒను సస్పెండ్ చేయాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకుండా ఆయా యాజమాన్యలకు కొమ్ము కాస్తున్న కమలాపూర్ మండల విద్యాధికారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డెమోక్రట్రిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండు చేసింది. అంతేగాక రాష్ట్ర పాఠశాల విద్య కమీషనర్‌కి ఫిర్యాదు చేసింది. డెమోక్రట్రిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్, కో కన్వీనర్లు శ్రావణ్, గణేష్ మాట్లాడారు. అంబాల గ్రామ పరిధిలోని సాకేత విద్యామందిర్‌పై గత నెల నియమాలకు విరుద్ధంగా యూనిఫామ్స్ అమ్ముతున్నారని ఆరోపించారు. డెమోక్రటిక్ స్టూడెంట్స్ మండల విద్యాధికారి ఈ స్కూల్ యూనిఫామ్ లను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కమలాపూర్ ఎంఈవో ఆ స్కూల్ యాజమాన్యంతో కుమ్మక్కయ్యా రని ఆరోపించారు. నియమ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి సాకేత విద్యామందిర్ పై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో పై అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినప్పటికి కూడా జిల్లా విద్యాధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తూ ఆ స్కూల్ యజమాన్యానికి అనుకూలంగా ప్రవర్తిస్తున్నందున చర్యలు తీసుకోగలరని వారు డిమాండ్ చేశారు.

# పనులు త్వరగా పూర్తి చేయాలి



ప్రజాపక్షం/సంగెం: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కోరారు.శుక్రవారంమండలంలోనిగవిచర్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న పనులను ఆమె పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించాలని ఆమె సూచించారు. ఎంపీడీఓ రవీందర్, ఎంఈఓ విజయ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పర్వతగిరిలో..

పర్వతగిరి మండలంలోని ఏనుగల్లు గ్రామపంచాయతీలో రైస్‌మిల్, హైస్కూల్, పల్లె ప్రకృతి వనాన్ని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె హైస్కూల్‌లో అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఎంఎన్ఓ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన చిన్నారి మోతె నక్షత్ర కుటుంబాన్ని శుక్రవారం వేలేరు మండలయూత్ అధ్యక్షుడు గ్రామమాజి ఉపసర్పంచ్ ఎండి సద్దాం హుస్సేన్ పరామర్శించారు. చిన్నారి నక్షత్ర మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యలను పరామర్శించారు. వారికి మూడు వేల రూపాయల ఆర్ధిక సహాయం అందించి వారికుటుంబానికి అండగా ఉంటానని బరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు ఇట్టబోయిన భరత్,ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, యువజన నాయకులు అజయ్, శ్రీకాంత్, రమేష్, రాజశేకర్, సంపత్, సలీమాలిక్, రమేష్ కులసంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పోషిరెడ్డి



ప్రజాపక్షం/ తరిగొప్పుల: చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్‌గా తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన అర్జుల పోశిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోషిరెడ్డి మాట్లాడుతూ తనను డైరక్టర్‌గా ఎన్నుకున్న పాలకవర్గానికి, కాంగ్రెస్ పార్టి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టి మండల కమిటీకి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుబిడ్డగా తనకు డైరక్టర్ పదవి ఇచ్చినందుకు రైతులకు తనకు తోచిన విధంగా వారికి సహాయ,సహకారాలు అందిస్తానన్నారు. మార్కెట్ కమిటీని మరింత బలోపేతం చేసే విధంగా తన వంతు పాత్ర పోషిస్తానని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాపక్షం/పర్వతగిరి: పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రోటరీ క్లబ్ వారి సాయంతో పేద విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల మహిళా అధ్యక్షురాలు సువార్త, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

పర్వతగిరి మండలంలోని గుగులోతు తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చందునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతీ యువకులతో కలిసి ఎమ్మెల్యే తీజ్ వేడుకల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# రైతన్నలకు అండగా కాంగ్రెస్ పార్టీ

ప్రజాపక్షం/ఏటూరునాగారం: రైతు రుణమాఫీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నాయకులు .కార్యకర్తలు అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీతో రైతన్నల ముఖంలో ఆనందం ఉందినీ రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం, తొలి విడత లక్ష వరకు రైతులందరికీ రుణమాఫీ జరిగింది. రైతు రుణమాఫీ కెసిఆర్ పదేండ్లలలో చేయలేనిది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలకు చేసిందినీ అన్నారు. పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల కుప్పగా మార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినప్పటికీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న సాయంత్రం నాలుగు గంటలకు తొలి విడత లక్ష వరకు ఉన్న రుణాలను మాఫీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల ముఖంలో ఆనందం కనబడుతుందని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రైతు రుణమాఫీ కేసీఆర్ పదేండ్లలలో చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలకే చేసింది. గత పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని దానికి ఉదాహరణగా కాలేశ్వరం ప్రాజెక్టు అని స్పష్టంగా తెలియజేస్తున్నాము. కెసిఆర్ లక్షల కోట్ల దుర్వినియోగం చేశారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది.

# పాఠశాలకు సిసి రోడ్డు ఏర్పాటు

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో గల కట్టెల మండే ఎంపీపీఎస్ పాఠశాలకు సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి సిసి రోడ్డు ఏర్పాటు చేపించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బిఎన్ గుప్తా కాలనీ ఎస్ వి డిగ్రీకళాశాల కట్టెల మండే స్కూల్ దగ్గర సిసి రోడ్లు ఏర్పాటు చేపిస్తూ అక్కడ ఉన్న పాఠశాలకు కూడా లోపలికి వెళ్లడానికి పిల్లలకు ఉపాధ్యాయులకు ఇబ్బందులు పడుతున్నారని గేటు వరకు కాంట్రాక్టర్ తో మాట్లాడి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారథి రెడ్డి సిసి రోడ్డు ఏర్పాటు చేపించారు. ప్రజలు, విద్యార్థులు,అంగన్వాడీ టీచర్లు అజయ్ సారథి రెడ్డిని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు బాల చందర్,వరలక్ష్మి , పెరుగుకుమార్, రేషపల్లి నవీన్,దొనికేని రమేష్, కాసిం రామచంద్రయ్య, గణేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదలతో ఇబ్బందులు ఎదురవ్వకుండా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని బొమ్మాపూర్ శివారులోని మంద్రం చెరువు కట్ట,బొమ్మాపూర్ ఎస్సీస కాలనీలోని దూదెకుల ఒర్రె,ప్రాథమిక పాఠశాల,గ్రామపంచాయితీ భవనం,పెద్దంపేట వాగు వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.బొమ్మాపూర్ శివారులోని మంద్రం చెరువు భారీ వర్షాలకు మత్తడి పోస్తోందని చెరువు కట్ట కోతకు గురి అయ్యో అవకాశం ఉందని గ్రామస్థులు తెలుపగా వెంటనే చెరువు కట్టకు తాత్కాలిక మరమ్మత్తులు చెపట్టి పటిష్టం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు.బొమ్మాపూర్ ఎస్సీ కాలనీ వద్ద గల దూదేకుల ఒర్రె కల్వర్టును పరిశీలించి ఆర్అండ్ బి అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఒర్రె కాలువలోని చెత్త చెదారం తొలగించి నీరు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం గ్రామపంచాయితీని పరిశీలించి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. పెద్దంపేట వాగు వరద ప్రవాహీన్ని పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెరువులు, కుంటలపై నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లోని సమస్యలపై అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రానున్న నాలుగు రోజులు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అందుకు పునరావాస సహాయ కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు.

# పిఆర్‌టియు సభ్యత్వ వారోత్సవాలు

ప్రజాపక్షం/పాలకుర్తి: జనగామ జిల్లాలో జరిగే పీఆర్టీయూ సభ్యత్వ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, ఎల్లారెడ్డిలు అన్నారు. శుక్రవారం మండలంలోనిపలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు కేవలం పీఆర్టీయూ సంఘంతోనే సాధ్యమవుతుందన్నారు. త్వరలోనే సీఎంని కలిసి ఒప్పంద పరిశుధ్య కార్మికుల నియామకం, ఉచిత విద్యుత్, పెండింగ్ బిల్లుల మంజూరితోపాటు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలలో 3 డీఏలను, పీఆర్సీపై తగిన ఉత్తర్వులు ఇప్పిస్తామన్నారు. మండల శాఖ అధ్యక్షులు బైకాని వెంకన్న, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్, మహిళ ఉపాధ్యక్షురాలు ప్రవీణ సూరప్రకాశ్, ఇమామ్ అలీ, రాజేంద్రప్రసాద్, ఏకాంబ్రం, మురళి, సురేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/గణపురం:గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రెడ్డి రాజిరెడ్డి విద్యుత్ షాక్ తో మరణించగా శుక్రవారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి నివాసానికి చేరుకొని వారి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . అనంతరం గండ్ర సత్తన్న మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయాన్ని అందే విధంగా చూస్తామని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

### కుటుంబానికి గ్రామస్తుల చేయూత

లక్ష్మారెడ్డి పల్లి పేద కుటుంబానికి చెందిన రెడ్డి రాజిరెడ్డి గారి కుటుంబ సభ్యులకు గ్రామస్తులు తోచిన విధంగా జమచేసి 16000 వేల రూపాయలు వారి కుటుంబానికి హార్థిక సహాయం అందించడం జరిగింది. సహాయం చేసిన వారు గుడిపాటి చంద్రారెడ్డి,ఒద్దుల అశోక్ రెడ్డి,కాంతాల సమ్మిరెడ్డి, కొత్త రామ్ రెడ్డి,ఒద్దుల మల్లారెడ్డి,పున్నం రఘుపతి రెడ్డి, వీరమల్ల వీరారెడ్డి, పెంచాలా సాంబయ్య, మేడిపల్లి శ్రీనివాస్, మొగిలి శంకర్, రామిడి ప్రకాష్ రెడ్డి, మొలుగూరి రాజు, భోజ వాసుదేవరెడ్డి, ఒద్దుల రవీందర్ రెడ్డి,ముదిగొండ కృష్ణమూర్తి,కుచన రఘు తదితరులు సహాయాన్ని అందించడం జరిగింది.

# వైద్య శిబిరం పరిశీలన

ప్రజాపక్షం/గణపురం: గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డిఎంహెచ్ ఓ డాక్టర్ మధుసూదన్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి పరిశీలించారు. వర్షాకాలం సీజన్లో ప్రజలు రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీధి వీధికి తిరిగి నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# ప్రజలను అప్రమత్తం చేయాలి

ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః జిల్లాలో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా క్రాంతి వల్లూరు సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లాని తహసీల్దార్ లు ,ఎంపిడీవోలు, వైద్య ఆరోగ్యశాఖ సంబందిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ అధికారులనుద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో రెండు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరదల కారణంగా నష్టాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువు కట్టలు, కుంటలు, తెగిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలుగు పారే అవకాశం ఉన్నందున అలుగుల వద్ద జాలీలు ఏర్పాటు చేయాలన్నారు. చెరువులు ,నిండిన తరువాత చేపట్టే చర్యలపై నివేదికలు అందించాలని, నీటిపారుదల శాఖఅధికారులను ఆదేశించారు. చెరువులు ,ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి నారాయణఖేడ్ నల్లవాగు ,జహీరాబాద్ నారింజ వాగులు అకస్మాతుగా పొంగితే ప్రజల అటువైపు వెళ్లకుండా అవసరమైన చర్యలు తీసుకువాలన్నారు. ప్రజలకు వరదలు పై అవగాహన కల్పించాలన్నారు. హెచ్చరికలు జారీ చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. పంచాయతీ సెక్రెటరీలు, ఎంపిడిఓలు తహసీల్దార్‌లో కో ఆర్డినేషన్లో లైన్ ఏరియాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అధికారులు తహసీల్దార్‌లు, ఆర్డీఓలు ఎంపిడీఓలు, హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలన్నారు. కూలిపోయే అవకాశం ఉన్న పాత ఇండ్లు కార్యాలయాలను గుర్తించి వాటిని ఖాళీ చేసే విదంగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. నిర్వాసితులను అక్కడి నుండ తరలించాలన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెంగల ఇందిర గారి సోదరి బండి నిర్మల ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల రాజబాబు,భాషబోయిన సుధాకర్, సోషల్ మీడియా అధ్యక్షులు అశ్రఫ్ పాషా,గ్రామ పార్టీ అధ్యక్షులు మందపురి సతీష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు అక్షరాభ్యాసం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా బోగి సువర్ణ సురేష్, సెక్టార్ సూపర్‌వైజర్ ఆశాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం దూపకుంట రోడ్డులోని గిరిప్రసాద్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు, తల్లులు, గర్భిణీలతో కలిసి చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ బోగి సువర్ణ సురేష్, సూపర్‌వైజర్ ఆశాదేవిలు మాట్లాడుతూ.. జాతీయ నూతన విధానంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో రెండున్నరేళ్ల పిల్లల నుంచి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వరకు చదువు చెప్పే విధంగా ముందుకు తీసుకొచ్చారని, ఉచితంగా బుక్స్, భోజనం కల్పించి అనేక సాంస్కృతిక, ఆటలు, పాటలు, కథలు నేర్పిస్తున్నారన్నారు. కావున పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు జయశ్రీ, సాహెదా బేగంలతోపాటు ఆయాలు, ఆశా వర్కర్లు, బిల్ కిన్ ఐకేపీ ఆర్పీలతోపాటు పిల్లలు, తల్లులు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శాకంబరి మహోత్సవాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు శుక్రవారంతో 14వ రోజుకు చేరుకున్నారు. ఉదయం 5 గంటలకు నిత్యాహ్నికం పూర్తి చేసిన అనంతరం తిథి మండల దేవతా యజనంలో భాగంగా కాళీ క్రమాన్ననుసరించి అమ్మవారి ఉత్సవ మూర్తుల్లో ఇచ్ఛాశక్తిని మాత్రా గాను షోడశ్రీ క్రమనన్ననుసరించి జ్ఞానశక్తిని సర్వమంగళగా అలంకరించి పూజారాధనలు జరిపారు. దశమహావిద్యలో అద్య విద్యయైన కాళీ సపర్యా క్రమంలో త్రయోదశికి అధిదేవత మన్మథుడు. పంచతన్మాత్రల నుంచి పంచ భూతాలు పుట్టినవి. పంచ భూతాలైన ఆకాశ, వాయు, తేజో, జల, పృథ్వీ నందు వాటి సుక్ష్మాంతములైన గుణముల వరుసగా శబ్ద, స్పర్శ, రూప, రస, గంధముల రూపమున అమ్మవారు వ్యాపించి ఉన్నది.

## లింగమూరుగూడెంలో ముచ్చటగా మూడు జెసిబిలు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం లోని లింగమోరీ గూడెం శివారు లో 3 జేసీబీ లతో దాదాపు 100 ట్రాక్టర్ లతో ఇసుక తోడేస్తున్నారు. అక్రమ దందా కొనసాగుతుందని రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు తెలిపిన కూడా ఫలితం లేకుంట పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 ఎకరాల భూమిని కొందరు వ్యవసాయం చేస్తామని కొనుగోలు చేశారు. వ్యవసాయం మాటన ఇసుక దందా దాదాపుగా నాలుగు సంవత్సరాల నుండి మాఫియా కొనసాగిస్తున్నారు. భూమిలో ఫామ్ ఆయిల్ తోటపెడుతున్నట్లుగా పెట్టి దాదాపు 20 నుంచి 24 ఫీట్ల లోతు నుంచి మూడు చేసే జేసీబీ లతో తవ్వకాలు చేస్తున్నారు. రైతుల కోసం నీటి సదుపాయం, సైఫోన్ పైపులు వేసుకున్న కూడా వాటిని సైతం లెక్కచేయకుండా కుల్చేశారు. టీడీపీ సమయంలోవేసిన చెక్ డ్యామ్ సైతం నామరూపం లేకుండా చేశారు. రోజుకు 100 ట్రాక్టర్లు సుమారు ఒక ట్రాక్టర్ కు 1700 రూపాయలు వసూళ్లు చేస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వాపోతున్నారు. ఇసుక అక్రమ రవాణా..? విక్రమ రవాణా నా..? అన్న విషయమే చర్చ కొనసాగుతుంది.

**నా హద్దురాళ్ళు కూల్చేసి.. నా భూమిని నాశనం చేస్తున్నారు.. రైతు లింగం కృష్ణారెడ్డి**

వ్యవసాయం చేయడం కోసం సర్వేనెంబర్ 85 లో రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. తన హద్దు రాలను దాటి ఇసుక తీస్తున్నారని, వ్యవసాయం చేయడం కోసం కరెంటు స్తంభాలు సైతం లెక్కచేయకుండా తవ్వకాలు చేస్తున్నారని పలుమార్లు తాసిల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులకు తెలిపినప్పటికీ కూడా ఒకరిపై ఒకరు వారికి కంప్లైంట్ చేయాలి వీరికి కంప్లైంట్ చేయాలని, సమాధానం చెబుతున్నారే తప్ప చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నర్సింగ్ గౌడ్... స్థానికుడు**

తాటిచెట్లుతో జీవనం గడుపుకునే వారం మాకు జీవనం లేకుండా చేస్తూన్నారని ఇసుక తవ్వకాలు ఆపాలని కోరుతున్నారు. బండపల్లి ఎల్ల గౌడ్ నందనం గ్రామం గౌడన్నల జీవనాధారం తాడి చెట్లను ఇసుక దందా చేస్తూ కూల్చేస్తున్నారని.తాడిచెట్లను కూల్చి వేయకుండా కాపాడి ఇసుక దందాకు అధికారులు చెక్ పెట్టాలని వేడుకున్నారు.



చిక్కుల యాదగిరి.. కౌలు రైతు నందనం

సర్వేనెంబర్ 85,86, 87,90, తదితర నెంబర్ లోపల భూముల్లో ఇసుక తవ్వకాలు చేస్తున్నారని వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు స్తంభాల సైతం కూల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్తంభాలు కూల్చేయకుండా ఇసుక దందాను ఆపాలని వేడుకున్నారు.

**కటయ్య నందనం గ్రామం కౌలు రైతు**

లింగవరం గూడెం గ్రామంలోని వ్యవసాయ భూమిని కౌవులు కు తీసుకొని వ్యవసాయం చేస్తున్నామని తాను వ్యవసాయం చేస్తున్న భూమి పక్కనే గత మూడు సంవత్సరాలుగా మూడు జెసిబి లతో వందలాది ట్రాక్టర్లు లో ఇసుక తరలింపు కార్యక్రమాలు చేస్తున్నారని అట్టి భూమిలో ఉన్నటువంటి కరెంటు స్తంభాలు కూలిపోయే అవకాశం ఉందని తద్వారా వ్యవసాయానికి ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**జెసిబి సీజ్ చేశాం ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్**



లింగమూరిగూడెంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు తవ్వకాలు చేస్తున్న జెసిబి ని స్టేషన్ తరలించి సీజ్ చేసినట్లు ఐనవోలు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మూడు జెసిబిలు తవ్వకాలు చేస్తుండగా ఒక జెసిబి సిజ్ చేయగా మిగతా రెండు జెసిబిలు పరారీలో ఉన్నట్లు తెలిపారు త్వరలోనే వాటిపై విచారణ జరిపించి కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరుగుతుందని వెల్లడించారు. అక్రమ దందాలు కొనసాగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మేమెంతో.. మాకంత వాటా కావాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బీసీల కుల గణన చేపట్టాలని.. బీసీలంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని.. మేమెంతో మాకంత వాటా కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బీసీలు దూరం కావడం వల్లనే గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి మెజార్టీ తగ్గిందని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళ తెరిచి బీసీ కుల గణన చేపట్టాలన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని సత్యం కన్వెన్షన్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. మనకున్న తెలివి ప్రపంచంలో ఎవరికీ లేదన్నారు. బీసీల లెక్కలు తీయమంటే ప్రభుత్వాలకు బాధ ఎందుకని ప్రశ్నించారు. గత ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో కుల గణన చేపడతామని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కుల గణన చేయాలన్నారు. లేని పక్షంలో బీఆర్‌ఎస్, బీజేపీలకు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, ముదిరాజ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాం కుర్మా, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణి మంజరి, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర నాయకుడు కుందారపు గణేష్‌చారి, బాలగాని బాలరాజ్‌గౌడ్, నగర శేఖర్, ఎలకట్టి విజయ్‌కుమార్, బోనగాని యాదగిరి గౌడ్, జనగాని శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘం నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, డాక్టర్ చిర్ర రాజుగౌడ్, సురేష్, అశోక్‌గౌడ్, నాగరాజు, యాకయ్య, శోభారాణి, పద్మజ, మధు, రవి, ప్రతాప్‌గౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకుంటున్న వర్షాలు

**గత సంవత్సరం జులైలోనే...**

**ప్రజాపక్షం/నెక్కొండ:** గత సంవత్సరం జులై నెలలో నెక్కొండ మండలంలోని అన్ని చెరువులు, కుంటలు నిండి పొంగి మత్తడి పోస్తూ వాగులు, వంకలు విస్తృతంగా ప్రవహించడంతో మండలంలోని నర్సంపేటకు వెళ్లే ప్రధాన రహదారి పెట్రోల్ బంక్‌ల వద్ద కల్వర్టు రోడ్డు తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. ఇలా గత జులై నెలలో రెండు మూడు పర్యాయాలు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాకపోకలు లేక వరద నీటిలో రోడ్డు కొట్టుకుపోవడంతో అనాటి సిఐ ప్రస్తుత ఏసిపి తిరుమల్ తన సిబ్బందితో ప్రవహిస్తున్న నీటి నుండి ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చారు. ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై పోలీసుల అనాటి తీరుపై విపరీతమైన అభిమానం చూరగొన్నారు. పంచాంగ శ్రవణాల్లో ఈ సంవత్సరం వర్షాలు సరిగ్గా పడవని తెలవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రుణమాఫీ చేసిన ఆనందంలో ఉన్న రైతులకు వర్షాలు శనివారం నుండి రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నాయని కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీనితో రైతన్నలు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత సంవత్సరం వరద నీటిలో కొట్టుకుపోయిన పెట్రోల్ బంకుల వద్ద కల్వర్టు రోడ్ నేటికి మరమ్మత్తు లేకపోవడం అధికారుల పనితీరు ఏమిటో ప్రజలకు అర్థం అవుతుంది. నిద్రావస్థలో ఉన్న అధికారులపై ప్రజలు తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. సంవత్సర కాలం గడిచిన ప్రజల ఇబ్బందులను గమనించలేని అధికారులు ఎందుకోసం ఉన్నారో, ఏమి చేస్తున్నారోనని ఆరోపణలు ప్రజలు చేస్తున్నారు. ఇప్పటికైనా సహకరించాలన్నారు.

## పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రాయపర్తి పట్టణ ప్రధాన సమస్యల పరిష్కారం, అభివృద్ధి పై ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల ప్రధాన సమస్యలు తెలుసుకొని, తగు పరిష్కారాలు చూపుతూ, స్థానిక సంస్థల ఎన్నికలలో అవలంభించాల్సిన విధానాలపై పార్టీ శ్రేణులకు, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఏ విధమైన సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పార్టీలో కష్టపడే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,జిల్లా నాయకులురాలు వనజ రాణి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్దన్ రెడ్డి, మచ్చ నిలయ్య, ఎండి ఉస్మాన్, కోటి, మల్యాల నర్సింహమూర్తి, ఎండి అఫ్రోజ్, గారే బిక్షపతి, ఐత సాంబయ్య, ఎండి గౌస్ ఖాన్, కోతి క్రాంతి, పిరణి ప్రవీణ్, ఐత కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** మాదక ద్రవ్యాల వలన కలిగే నష్టాలపై అవగాహన సదస్సును శుక్రవారం ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ వాడడం వలన మానసిక, శారీరకంగా నష్టపోతారని, సమాజానికి నష్టం కలుగుతుందన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలు కోల్పోయిన కొంత మంది వ్యక్తుల చరిత్రను తెలిపారు. ఎవరైనా గంజాయి త్రాగిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారు కనిపిస్తే 100 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శంకర్, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ భూక్య వెంకన్న, పోలీస్ సిబ్బంది, 150 మంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వరినాటే యంత్రంతో అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరినాటే యంత్రంలో అధిక దిగుబడులతో పాటు, డబ్బులను ఆదా చేసుకోవచ్చని వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి ఉషా దయాల్ అన్నారు. నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో రైతు కప్పల బాలరాజు వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 11 గంటలకు యాంత్రీకరణ వరినాటు క్షేత్ర ప్రదర్శన రైతులకు వ్యవసాయశాఖ ద్వారా చూపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసాయాధికారి డి ఉషాదయాల్ హాజరై మాట్లాడుతూ యంత్రంతో వరి నాటు కోసం కేవలం ఎకరాకు ఐదువేలు ఖర్చు మాత్రమే అవుతుందన్నారు. నారుమడి, నారు మోసే ఖర్చులు ఉండవని తెలిపారు. ఎకరాకు 12 కిలోల విత్తనం సరిపోతుందని, కూలీల కొరత అధిగమించవచ్చునన్నారు. 20 రోజుల వయస్సున్న నారును నాటుట ద్వారా పిలకల సంఖ్య అధికంగా వస్తుందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి ఏ నాగరాజు, ఏఈఓ రాజీవ్ లోచన్, గ్రామ రైతులు మాలోతు శివలాల్, మూడు శ్రీను, బండి రాజు, సభావత్ రంజిత్, లింగయ్య, గట్టయ్య పాల్గొన్నారు.

## ఉద్యోగులకు సన్మానం



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట డిపోలో లక్ష్యే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఎక్కువ ఆదాయం డిపోకు తీసుకొచ్చిన ఉద్యోగులను సన్మానించి, పురస్కార పత్రాలను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ శుక్రవారం అందించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ అంకిత భావంతో పని చేసిన ఉద్యోగులకు సంస్థలో సరైన గుర్తింపు ఉంటుందన్నారు. డిపోను అభివృద్ధి చేయాలంటే సమిష్టి కృషి ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ప్రభాకర్, సూపర్‌వైజర్ నారాయణ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.